# మిచౌంగ్ తుఫాను ఎఫెక్ట్

## నగరాన్ని కమ్మేసిన మబ్బులు * రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

**గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు..**

వర్షానికి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఖైరతాబాద్ మీదుగా కోఠి వెళ్లే రోడ్‌లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. అమీర్‌పేట నుంచి మాదాపూర్ వెళ్లే మార్గంతో పాటు పంజాగుట్ట నుంచి కొండాపూర్ రోడ్డు, సికింద్రాబాద్ నుంచి జూబ్లీహిల్స్, మాదాపూర్ మీదుగా హైటెక్‌సిటీ వెళ్లే రోడ్డు మొత్తం వాహనాలతో బ్లాక్ అయింది. జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఒక్కో వెహికిల్ ఇంటికి చేరడానికి కనీసం గంట సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా..అనూహ్యంగా పెరిగిన వాహనాల రద్దీతో ఏం చేయలేకపోయారు. నగరంలో ప్రధానరోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికింద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు, హబ్సిగూడ-నాచారం, ఉప్పల్-మేడిపల్లి..వరంగల్ జాతీయ రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.



హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నగరం అంతటా వర్షం కురుస్తున్నాయి.రెండు రోజులుగా ముసురు వీడటం లేదు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం ఉదయం నుంచి ఎడతెరపని ముసురుతో జన జీవనం పూర్తిగా అస్తవ్యస్తం అయ్యింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతల్లో వరద నీరు నిలవడంతో వాహనాలు నిదానంగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డా రు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..ఖైరతాబాద్, నాంపల్లి, బేగంపేట, అమీర్‌పేట, జీడిమెట్ల, సూరారం, బాలానగర్, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి, అల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, బేగంపేట్, సికింద్రాబాద్, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బోరబండ,నారాయణ గూడ, హిమాయ్‌నగర్, అబిడ్స్, కోఠి, బేగంబజార్, సుల్తాన్‌బజార్, నాంపల్లి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, దోమలగూడ, ట్యాంక్‌బండ్, తార్నాక, బోడుప్పల్, నాచారం, హయత్‌నగర్, ఎల్బీనగర్, అమీర్‌పేట, చంద్రాయణగుట్ట, పాతబస్తీలోని తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. బోయిన్‌పల్లి, మారేడుపల్లి, అల్వాల్, బాలాజీనగర్, ప్యా ట్నీ ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుత్బుల్లాపూర్, చింతల్, గుండ్లపోచంపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

## నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటా

### కాంగ్రెస్ నేత మహ్మద్ అజహరుద్దీన్



సమావేశంలో మాట్లాడుతున్న అజాహరుద్దీన్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 5,ప్రభాత వార్త: తాను ఓడిపోయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో నియోజకవర్గం లో తనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, నేతలలకు అండగా ఉంటానని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ వారి తరపున నిలబడతానని అన్నారు. తాను నియోజకవర్గాని వచ్చిన అతితక్కువ సమయంలోనే ప్రజలను తనపై ఎంతో ప్రేమను ,ఆదరాభిమానలను చూపారని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాగంటి గోపినాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఓవైపు రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చినపనపటికీ తాను ఓడిపోవడం బాధగా ఉందని తనను ఓడించేందఉకు అధికారపార్టీ నేతలు ధనబలంతో, అధికారబలంతో మరోపార్టీ బలంతో ఎన్నో కుట్రలు చేశారని అయినా కూడా చివరకు తాను పోటీలో గట్టిపోటీ ఇచ్చానని అన్నారు. తనకు ఓట్లేసిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పిసిసి ఛీఫ్‌రేవంత్‌రెడ్డి,రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జునా ఖర్గేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాంగోపాల్ పేట వెంగళరావునగర్‌లో అగ్ని ప్రమాదం

### 25వేల ఆర్థిక సహాయం అందించిన కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్



బేగంపేట డిసెంబరు 5,ప్రభా తవార్త : రాంగోపాల్‌పేట డివి జన్ పరిధిలోని వెంగళరావు నగర్‌లో మంగళవారం మధ్యా హ్నం ఒక ఇంట్లో మంటలు వచ్చా యి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పివేసారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని,బాధి తురాలు అంగన్ వాడీ ఉపాధ్యా యురాలు రమ తెలియజేసారు.మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఒక్క లైటు మాత్రమే వేసి ఉన్నామని,ఒక్కసారిగా మంటలు వచ్చాయని ఆమె తెలిపారు.విషయం తెల్సుకున్న రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.తన వంతుగా రూ 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు.జరిగిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం కోసం కృషి చేస్తానని వారికి కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకులు నరేష్,సాగర్, స్వప్న,అశ్వని,నరేంద్రపాల్,ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## కార్తీక మాసోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

చిక్కడపల్లి డిసెంబరు 5 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పవిత్రమైన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో కారిక మాసోత్సవాలను పురస్కరించుకుని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయం ఈవో లక్ష్మారెడ్డి వివరించారు. ఇందులో భాగంగా 8న నెయ్యితో అభిషేకం, 11న మాసశివరాత్రి సందర్భంగా ఘృతశర్కరాభిషేకం, సాయంత్రం ఆరుగంటలకు ఉమామహేశ్వరస్వామివారి కల్యాణం ఉంటుందని ఈఓ వివరించారు. 12న మహాన్యాసం ప్రారంభం అవుతుందని, బిల్వార్చన, అన్నపూజ, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు.

## వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని 18,19న ఛలో ఢిల్లీ

### ఎస్సీకార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి




సమూవేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి, గజ్జెలకాంతం తదితరులు

హైదరాబాద్, డిసెం బరు 5,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18,19 తేదీల్లో ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ గజ్జెలకాంతంతో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ ఎస్సీలకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అందుకు పార్లమెంట్‌లో బిలుపెట్టాలన్నారు. లేకుంటే మోదీ హామీ ఎన్నికలకోసం ఇచ్చిన హామీలా చూడాల్సి వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర దళిత జనాభాలో 75శాతం మాదిగలు ఉన్నారన్న ఆయన చేవెళ్ల ఎస్సీడిక్లరేషన్‌లో కాంగ్రెస్‌పార్టీసైతం వర్గీకరణను అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. 19 ఎస్సీనియోజకవర్గాల్లో 16సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించుకున్నామని అంటే మాదిగలు మొత్తం కాంగ్రెస్‌కు మద్దతు పలికిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కావున ప్రభుత్వ పదవుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో 75శాతం మాదిగలకు కేటాయించాలని ప్రతి జిల్లా యూనిట్‌గా మార్చి మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ మాదిగ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రైళ్లు అప్పుడే ఫుల్

తార్నాక, డిసెంబర్ 5 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు ఏపికి వెళ్లాలనుకునే వారికి ఈ సారి కూడా రిజర్వేషన్లు దొరకడంలేదు. రెండు నెలల ముందే ఇటు వైపు వెళ్లాలనుకునే వారికి సీట్లన్ని నిండిపోయి రిజర్వేషన్లు దొరకడంలేదు. ఆంధ్రవైపు వెళ్లే రైళ్లని ఫుల్ అయి పోయాయి. సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్లు ఫుల్ అయ్యాయి. ఏ రైలు చూసినా వందలాది మంది వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ వాడ, గుంటూరు, విశాఖ వందే భారత్, గరీబ్ రథ్ రైళ్లలో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు రైల్వేపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో టికెట్ రిజర్వేషన్ కోసం వెళితే ఏ రైలుకైనా వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టులు ఉంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రైళ్లకు రిగ్రెట్ అని కూడా వస్తోందని పేర్కొంటున్నారు. ఏపికి వెళ్లే రైళ్లకు రెండు నెలల ముందే రిజర్వేషన్లు పూర్తి అయి నట్లు వస్తుందని పలువురు పేర్కొంటు న్నారు. లాంగ్ వెయిటింగ్ లిస్ట్ ఉన్నా ఇంకా నెల రోజుల సమయం ఉండటంతో రిజర్వేషన్ వస్తుందనే ఆశతో టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.కాని రిజర్వేషన్లు దొరకడంలేదు. దక్షిణ మధ్యరైల్వే ప్రయాణికుల కోసం కొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది కాని పండుగ రద్దీకి అనుగుణంగా నడుపడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైల్వే డిపార్ట్‌మెంట్ అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**జనవరి 14,15,16 తేదీల్లో రిజర్వేషన్లు ఫుల్**

జనవరి 14 నుంచి 16 వరకు సంక్రాం తి పండుగ దృష్ట్యా రైళ్లు ఇప్పటికే పూర్తిగా బుకింగ్‌తో నిండిపోయాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖ వైపు వెళ్లే రైళ్లకు విశాఖ, గోదావరి, జన్మభూమి, ఫలక్‌నూమా, వందే భారత్, ఈస్ట్‌కోస్ట్, జన్మభూమి, గరీభ్‌రథ్‌తో పాటు చెన్నై, ముంబాయి, బెంగళూరు నుంచి ఒడిశా వైపు వెళ్లే రైళ్లకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఈ సారైనా పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకొని అదనపు బోగీలను ఏర్పాటు చేయాలని ప్రత్యేక రైళ్లను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 5, ప్రభాతవార్త : బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వాసవి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా మచ్చబొల్లారం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటి బచావో-భేటీ పడావో కార్యక్రమంపై బాలలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా సాధికరత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ అధికారి వాసవి మాట్లాడుతూ బాలలు తమ హక్కులను తాము సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. బాలల హక్కుల గురించి విద్యార్థినిలకు ఆమె అవగాహన కల్పి ంచారు. స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# కాషాయంలో కలవరం



**బిఆర్ఎస్, బిజెపి ఒకటేనన్న ప్రచారం..**

**బిఆర్ఎస్,బిజెపి ఒక్కటనేనంటూ కాంగ్రెస్ క్రమం తప్పకుండా సాగించిన దుష్ప్రచారం ప్రభావం చూపిందని భావిస్తున్నారు. ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు రాష్ట్ర నేతలు గట్టిగా తిప్పికొట్టలేకపోవడం, ఎన్నికల సమయంలో పార్టీని వీడిన కొందరు నేతలు అదే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించడం వంటిని నష్టాన్ని కలగజేశాయని అంచనా వేస్తున్నారు. లోపాయకారి మిలాఖత్ కారణంగానే బిఆర్ఎస్ సర్కార్ అవినీతి, అక్రమాలపై కేంద్రప్రభుత్వం, వివిధ దర్యాప్తు సంస్థలు, ఏజెన్సీలు తగిన చర్యలు తీసుకోలేదనే పద్ధతుల్లో కాంగ్రెస్ సహా కొన్ని పక్షాలు చేసిన ప్రచారన్ని ప్రజలను నమ్మే పరస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఈనేపథ్యంలో వీలైనంత తొందరలో క్షేత్రస్థాయిలో సమీక్షలు ముగించుకుని వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని భావిస్తుంది. నిర్ణీత గడువు ప్రకారమైతే నాలుగు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి మెజార్టీ ఎంపి సీట్లు గెలవడం ద్వారా మళ్ళీ సత్తాచాటాలనే భావన నేతల్లో వ్యక్తమవుతుంది.**

## ఎందుకిలా జరిగింది..?

### గ్రేటర్‌లో ఆశించిన స్థాయిలో గెలవని బిజెపి

### నాలుగైదు వస్తాయనుకుంటే ఒక్కదానితోనే సరి

### ఓడిన నియోజకవర్గాలపై నేతల అంతర్మథనం

హైదరాబాద్, డిసెంబరు 5,ప్రభాతవార్త: ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ గ్రేటరోలో తగిన ఫలితాలను సాధించలేకపోవడంపై బిజెపి ఆలోచనల్లో పడింది. హైదరాబాద్‌తోపాటు శివారు జిలాల్లోలనూ మరిన్ని స్థానాలు గెలుచుకుంటామని ఆశించినా ఫలితం అందుకు విరుద్ధంగా రావడంతో పార్టీ మొత్తం గందరోగళంలో పడింది. హైదరాబాద్‌లోని ఒక్క గోషామహాల్ మినహా ఖైరతాబాద్, అంబర్‌పేట్, ముషీరాబాద్, ఉప్పల్, ఎల్బీనగర్, మహేశ్వరంలలో కూడా విజయం దక్కలేదు. దీంతో ఈ పరిస్థితికి గల కారణాలను పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయి. స్వయంగా ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రా ముఖ్యమంత్రులు అనేక మంది ప్రచారం చేసినా కేవలం ఒకే ఒక్క స్థానానికి పరిమితం కావాల్సి వచ్చిందో విశ్లేషిస్తున్నాయి. పార్టీ సంస్థాగత బలోపేతం అయ్యేందుకు కావాల్సి అనేక అవకాశాలు ఉన్నా..వాటిని సద్వినియోగం చేసుకోవడం, క్షేత్రస్థాయిలో వెళ్లకపోవడం వల్లే ఈపరిస్థితి వచ్చిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏడాదిక్రితం బిఆర్ఎస్ -బిజెపి మధ్యనే అనేక సందర్భాల్లో ప్రధాన పోటీ జరగడం జిహెచ్ఎంసి మెరుగైన ఫలితాలు సాధించడం జరిగింది. గత లోక్‌సభ ఎన్నికల తర్వాత 2020లో జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో 48మంది కార్పొరేటర్లు గెలుపొందడం ద్వారా బిజెపి సంచలనం సృష్టించింది. అంతకు ముందు ఆపార్టీకి నలుగురు మాత్రమే కార్పొరేటర్లు ఉండగా ఏకంగా 48కి చేరుకోవడం ద్వారా బిజెపి పట్ల ప్రజల్లో ముఖ్యంగా పట్టణ ప్రాంతం ఓటర్లలో ప్రభావం పెరుగుతుందని, హిందుత్వ నినాదంతో ఓటర్ల పోలరైజేషన్ దిశగా హైదరాబాద్ ప్రజలు అడుగులు వేస్తున్నారనే చర్చ కూడా అప్పట్లో బలంగా సాగింది. ఈనేపథ్యంలో ఎలాగైన గ్రేటర్‌లో ఐదారుస్థానాలనైనా గెలుచుకుంటుందన్న ఆశ నేతల్లో ఏర్పడింది.

# నగరంలో పెరిగిపోతున్న డ్రగ్స్ వినియోగం

### డ్రగ్స్ బారిన పడుతున్న యువత

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: నగరంలో చాపకింద నీరులా డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరుగుతుండడంతో యువకులు మృత్యువు బారిన పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత వింత చేష్టలు, నలుగురిలో ఉన్నా ఒంటరిగానే ఉండడం, పార్టీ ఏదైనా మత్తులో తూగడం వంటి సంఘటనలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. పార్టీలు, పబ్‌లు ఇలా ఎక్కడైనా ఏదో ఒక స్థాయిలో డ్రగ్ వినియోగం పెరగడంతో యువత తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇలా ఎక్కడైనా ఏదో ఒక స్థాయిలో డ్రగ్ వినియోగం జరుగుతోందని అంటున్నారు. స్నేహితులతో కలిసి డ్రగ్స్ తీసుకుని వచ్చి ఇంట్లో ఒంటరి జీవితం గడుపుతున్నారు. డ్రగ్స్ వినియోగం పెరిగి వింతగా ప్రవర్తించిన సంఘటనలతో వారి తల్లిదండ్రులు భయపడి చికిత్స చేయించడం కోసం వైద్యుల వద్దకు పరుగులు తీసే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి కేసులు గతంలో కంటే 10 నుంచి 15శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతున్నారు. స్టిమెలెన్స్, నాన్ స్టిమెలెన్స్ అని రెండు రకాల మాదవ ద్రవ్యాలు ఉంటాయని, ఇందులో నాన్ స్టిమిలెన్స్‌లో మత్తుగా ఉంటారని, కొకైన్, ఎల్ఎస్‌డి, ఎండిఎంఏ తదితర స్టిమిలెన్స్ డ్రగ్, హెరాయిన్, కొకైన్, డైజోపియన్, గంజాయ్ తదితర వాటిని నాన్ స్టిమెలెన్స్‌గా పరిగణిస్తామని వైద్యులు చెబుతున్నారు. ఈ డ్రగ్ తీసుకోకపోతే వారిలో విత్‌డ్రాయల్ సిండ్రోమ్ చోటుచేసుకుంటాయి. ఈ విధంగా డ్రగ్ తీసుకోవడం వల్ల నిద్ర పట్టదని, కడుపులో నొప్పి, కాళ్ళు చేతులు వణకడం, విరేచనాలు, బిగ్గరగా ఏడవడం, నోట్లో నుంచి నీరు కారడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్టిమెలెన్స్ డ్రగ్స్ వల్ల వేగంగా గుండె స్పందనలు పెరుగుతాయి. గుండె వైఫల్యం చెందడం,డీ హైడ్రేషన్, మూత్ర పిండాలు వైఫల్యం చెందడం, స్ట్రోక్ వంటి ఇబ్బందులువస్తాయి. డీ హైడ్రేషన్ వల్ల చనిపోయే ప్రమాదముందని వైద్యులు వివరిస్తున్నా డ్రగ్స్‌ను ఎక్కువ డోసు తీసుకునే వారికి గుండె జబ్బులు ఉంటే వారికి ఆకస్మాత్తుగా గుండెపోటు వస్తుంది. మితిమీరిన డోసు వల్ల మెదడు నిస్తేజంగా మారడం, ఊపిరితిత్తులకు ఆక్సిజన్ అందకపోవడం, చనిపోవడం వంటి ముప్పు ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. చాలా రోజుల పాటు ఎక్కువ మోతాదులో డ్రగ్ తీసుకున్న వారు,సైకసిస్‌గా మారుతున్నారు. మతిమరుపు, అనుమానం వంటి ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి డ్రగ్ తీసుకునే వారు అస్తమానం డల్‌గా ఉంటున్నారు.

ఏదో బతకాలి. కాబట్టి బతుకుతున్నట్లు డల్‌గా ఉంటారు. వారిలో ఎలాంటి మోటివేషన్, చలాకీతనం లాంటివి ఉండవు. ఇలాంటి కేసులను లైఫ్ ఏ మోటివ్ సిండ్రోమ్‌గా వ్యవహరిస్తాం. కుటుంబంలో ఎవరికైనా జీన్ ఉంటే వీడ్ మాదక ద్రవ్యాన్ని వినియోగించిన వారిలో బై పోలర్,సిజోఫినియావంటి ఇబ్బందులనెదుర్కొం టున్నారు. ఎండిఎం డ్రగ్ వాడినవాళ్ళు అగ్రెసివ్‌గాఉంటారు. టీనేజర్లలో ఇరిటబుల్ సిండ్రోమ్ ఉండడం,కుటుంబసభ్యులను పట్టించుకోకపోవడం, ఎవరితో సన్నిహితంగా ఉండకపోవడం వంటివి చేస్తున్నారు. ఈ రకం లక్షణాలు టీనేజర్లలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి వారు చదవడంలో వెనకబడి ఉంటారు. ఏవిషయాలను పెద్దగా పట్టించుకోరు. ఇష్టాఇష్టాలు ఉండవు. ఇలాంటివి వారానికి రెండు, మూడు కేసులు వస్తున్నాయి. డ్రగ్స్ తీసుకున్న వారు ఇప్పుడు ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్న కేసులు అధికంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

# జడ్పీ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

### ఎన్నికల ఫలితాల మరుసటి రోజునే

### అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు

### ముగ్గురు జడ్పీటిసిలు శ్రీకారం

### జడ్పీఛైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరటంతోనే

### బిఆర్ఎస్ జడ్పీటిసిలు ఛైర్మన్ పదవిపై గురి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 5, ప్రభాతవార్త : ఇటీవల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు జడ్పీటిసిలు అవిశ్వాసతీర్మాణం పెట్టటానికి జిల్లా కలెక్టర్‌కు (ఫిర్యాదు) నోటీస్ ఇచ్చిన విషయం జిల్లా వ్యాప్తంగ చర్చనీయాంశంగ మారింది. ఈ విషయం జిల్లాలో రాజకీయంగ దుమారం లేపుతుంది. అయితే ఆదివారం ఓట్ల లెక్కింపు జరిగిన మరుసటి రోజుననే సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జడ్పీటిసి,జడ్పీ వైస్‌ఛైర్మన్, మరో ఇద్దరు జడ్పీటిసిలు కలెక్టరేట్‌కు వెళ్లి జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ముగ్గురు జడ్పీటిసిలు కీసర జడ్పీటిసి బి.వెంకటేశ(వైస్‌ఛైర్మన్), మేడ్చల్, శామీర్‌పేట మండలాల జడ్పీటిసిలు శైలజారెడ్డి, ఎం.అనితలాలయ్యలు ఆ ముగ్గురు కలిసి జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిపై అవిశ్వాస తీర్మాణం పెడుతున్నట్లు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టటానికి నోటీసులు అందజేశారు. అయితే మేడ్చల్ ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి(బిఆర్ఎస్) ప్రత్యేక చొరవ తీసుకుని జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినందున ఆ జడ్పీఛైర్మన్ పదవి నుంచి ఆయనను తప్పించటానికి అవిశ్వాస తీర్మాణం పెట్టటానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు జడ్పీటిసిలతో జిల్లా కలెక్టర్‌కు ఆయనపై అవిశ్వాస తీర్మాణం పెట్టటానికి నోటీసులు అందజేయటానికి ప్రోత్సహించి పంపారని రాజకీయంగ చర్చలు జిల్లా వ్యాప్తంగ జరుగుతున్నా యి. అయితే మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఎమ్మెల్యే ఎన్నికల్లో వ్యతిరేకంగ జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రచారం చేశారన్న కక్షతో జడ్పీటిసిలతో జడ్పీఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టటానికి శ్రీకారం చుట్టారని జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే మేడ్చల్ జడ్పీటిసి శైలజారెడ్డిని జడ్పీఛైర్మన్ (ఛైర్‌పర్సన్‌గా) చేయటానికి శ్రీకారం చుట్టి అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు నూతనంగ ఎన్నికైన ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పథకం ప్రకారం ముగ్గురు జడ్పీటిసిలతో కార్యచరణకు దిగారని రాజకీయంగ చర్చలు జరుగుతున్నాయి. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ పరిధిలో కేవలం ఐదు మండలాలు మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కీసర, ఘట్‌కేసర్ మండలాలు మాత్రమే ఉండి ఐదు మంది జడ్పీటిసిలుగ గతంలో ఎన్నిక కావటం జరిగింది. అయితే వీరిలో గతంలో జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి(బిఆర్ఎస్), వైస్‌ఛైర్మన్‌గా బి.వెంకటేశ(బిఆర్ఎస్), జడ్పీటిసిలుగా శైలజారెడ్డి(బిఆర్ఎస్), ఎం.అనితలాల య్య(బిఆర్ఎస్), ఎస్.హరివర్ధన్‌రెడ్డి(కాంగ్రెస్)లు ఎన్నిక కావటం జరిగింది. అయితే జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో, బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగ ఎన్నికల్లో పనిచేశారన్న నెపంతో జడ్పీఛైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిపై అవిశ్వాసతీర్మాణం పెట్టటానికి వారు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ఈ విషయం జిల్లా వ్యాప్తంగ చర్చనీయాంశంగా మారింది.

# రేవంత్‌రెడ్డిని సిఎంగా ప్రకటించడం హర్షణీయం

### అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్

హైదరాబాద్, డిసెంబరు 5,ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో మంచి రోజులు మొదల య్యాయని జలసౌధలో ఇంజనీర్లు పెద్దఎత్తున సంబురాలు జరుపుకున్నారు. త్వరలోనే సిఎంను కలిసి రాష్ట్రంలో ఇంజనీర్ల సమస్యలు వివరించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం జలసౌధలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంజనీర్లు పెద్దఎత్తున హాజరై హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్.నాగరాజు, కోశాధికారి సంతోష్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్దరిస్తామని, ప్రభుత్వ శాఖలల్లో పదవీవిరమణ తర్వాత కూడా ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వారిని వెంటనే తొలగిస్తామని చెప్పడంతోపాటు అర్హత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేస్తామని ప్రకటించారన్నారు. కావున తమకు రేవంత్‌రెడ్డి హా యాంలో అర్హత కలిగిన ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# అమెరికా వైద్యులకు సన్మానం


అమెరికా వైద్యులను సన్మానిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ బి.నాగేందర్

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: ఉస్మానియా ఆసుపత్రిలో పేద రోగులకు, కార్పొరేట్, ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య, సేవలు అందించడం అభినందనీయమని అమెరికా వైద్యుల బృందం పేర్కొంది. ఈమేరకు అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన జనరల్ సర్జరీ, ఆనస్థీషియా వైద్యుల బృందం ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించింది. రోగులకు అందించే వైద్యసేవల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు న్యూయార్క్ వైద్య, విశ్వ విద్యాలయంతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఉస్మానియా ఆసుపత్రిని ఎనిమిది వైద్య నిపుణులు ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్, ఆనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ పాండు నాయక్, ప్రొఫెసర్లు వెంకటేశ్వర్లు, పావని, మాధవిలతతోపాటు సమావేశమయ్యారు. ఆసుపత్రిలోని ఒపి, కులీకుతుబ్‌షా, పాత భవనాల్లోని వార్డులను పరిశీలించారు. ఇన్‌పేషంట్లుగా, చికిత్స పొందుతున్న రోగులకు వద్దకు వెళ్లి అప్యాయంగా పలకరించారు. ఇక్కడి వైద్యులు, సిబ్బంది మీతో ఎలా ప్రవర్తిస్తున్నారు. వైద్యసేవలు, సంతృప్తికరంగా ఉన్నాయా, అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం డాక్టర్ పాండునాయక్‌తో కలిసి ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్. బి.నాగేందర్ పుష్పగుచ్ఛం అందచేశారు, ప్రతిరోజు 2వేలమందిపైగా ఓపితోపాటు 200మంది ఇన్‌పేషంట్లుకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అమెరికా వైద్యులు ఏరియా, లూసియా జైసన్, డెన్మార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన వైద్య నిపుణులు, అదనపు సూపరిండెంటెంట్ డాక్టర్ త్రివేణి, ఆర్.ఎం.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని అధిష్టానం సిఎంగా నియమించాలి

సైఫాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేసిన, సమర్థుడైన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం సమంజసమని, హర్షించదగ్గ విషయమని జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఛాంబర్స్ మాజీ ఛైర్మన్ గొరకపూడి చిన్నయ్య దొర చెప్పారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అహంకారానికి, నిరంకుశ పాలనకు పరాకాష్టగా తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి తగిన బుద్ధి చెప్పారని ఆరోపించారు. టిడిపి నేత చంద్రబాబునాయుడు అరెస్టు విషయంలో కెసిఆర్ నియంతలాగా వ్యవహరించారని, చంద్రబాబు అభిమానులు, ఐటి ఉద్యోగులు హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు చేస్తున్న నేపథ్యంలో మంత్రులు కెటిఆర్, టి.హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించడం బిఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు. రేవంత్‌రెడ్డి నాడు టిడిపి, చంద్రబాబును వీడి వెళుతున్న సమయంలో ఎంతో హుందాగా వ్యవహరించారో అంతే హుందాగా రేవంత్‌రెడ్డి సిఎం పదవి చేపట్టబోతున్నారని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, ఇందుకు అవసరమైతే ఎపిలో ఉన్న రేవంత్‌రెడ్డి అభిమానులు అండగా ఉంటారని చిన్నయ్యదొర చెప్పారు. రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎపి నుంచి తెలంగాణకు వచ్చిన సెటిలర్లను కన్నబిడ్డల్లాగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు


మాధవరం కృష్ణారావును శాలువాతో సన్మానిస్తున్న వెంకటేశ్వర్లు

మూసాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన మాధవరం కృష్ణారావును తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి బొకె అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారుల శ్రమ, త్యాగం, కృషి ఫలితం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తున్నానని, ఇకముందు కూడా తన సేవలు యధావిధిగా కొనసాగుతాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా హామి ఇచ్చారు.

## మల్కాజిగిరి ఎమ్మెల్యేకు ఘన సత్కారం



అల్వాల్, డిసెంబరు 5 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మర్రి రాజశేఖర్ రెడ్డిని కార్పొరేటర్లు మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. వెంకటాపురంలో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు కార్యకర్తలు సహాయ సహకారాలుతోనే తన విజయం సాధ్యమైందని మర్రి తెలిపారు. అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేను సత్కరించారు. తన గెలుపులో పార్టీ శ్రేణులు కీలకంగా వ్యవహరించాయని కొనియాడారు. ప్రజలకు జీవితాంతం రుణ పడి ఉంటానని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేతలు అనీల్ కిషోర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, మోసిన్, సంతోష్, స్వప్న, అమృత, ఆశారాణి, జార్జ్, కన్నా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా : ముఠాగోపాల్

చిక్కడపల్లి డిసెంబరు 5 ప్రభాతవార్త: ముషీరాబాద్ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్ వ్యాఖ్యానించారు. మంగళవారం గాంధీనగర్‌లో తనను కలిసిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు తుడుం రాజేందర్, తుడుం లక్ష్మిలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్‌ను ఘనంగా సత్కరించి అభినంధించారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపించాయన్నారు.

# నాయకుల తప్పిదాలతో బిసిల్లో ఐక్యత రావట్లేదు

### పూలే, అంబేడ్కర్ స్ఫూర్తితో బిసి రక్షణ సమితి

### రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్


బిసి రక్షణ సమితి లోగో అవిష్కరిస్తున్న ప్రదీప్‌గౌడ్, రాజమౌళి, రాంచందర్

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: గత 15సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాటంలో పేదవర్గాలైన మాదిగ, మాదిగన ఉపకులాల పక్షాన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తాను ఒక బిసి ప్రజల గొంతుకనై ఉద్యమిస్తానని మహాజన సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహాజన సోషలిస్ట్‌పార్టీకి, రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఆయన మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. బిసి రక్షణ సమితి పేరుతో సామాజిక ఉద్యమ సంస్థను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరన పోరాటంలో మందకృష్ణమాదిగతో సుదీర్ఘకాలం పాటు భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. మందకృష్ణ మాదిగ 30ఏళ్ల స్వప్నం నెరవేరినట్లే అని ఎస్సీ వర్గీకరణకు అడ్డంకులు లేవని స్పష్టం చేశారు. ఈతరుణంలో అక్కడ నాఅవసరం కన్న బిసివర్గాల్లో ఉన్న అనైక్యతను రూపుమాపడమే కర్తవ్యంగా భావించి ఎంఎస్పీకి రాజినామా చేసినట్లు తెలిపారు. మాదిగ ఉద్యమ స్ఫూర్తితో బిసి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు రాజమౌళి, రాంచందర్ పాల్గొన్నారు.

## గ్రేటర్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా : తలసాని శ్రీనివాస్ యాదవ్


మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న అభిమానులు

అడ్డగుట్ట, డిసెంబర్ 5 ప్రభాతవార్త: ప్రభుత్వంలో లేమని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధైర్య పడకూడదని, ఎల్లప్పుడు అన్నింటికి అండగా ఉంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో నియోజకవర్గంలోని కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు తలసానిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో, గ్రేటర్‌లో మీరు చేసిన సేవలు, అభివృద్ధి, సంక్షేమపథకాల అమలుపై 3వ సారి హ్యాట్రిక్ బారీ మెజార్టీతో ఘన విజయం సాధించానని పలువురు తలసానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవిందర్ యాదవ్, బేగంపేట్ కార్పోరేటర్ మహేశ్వరీ, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శేఖర్, మాజీ కార్పోరేటర్లు శేషుకుమారి, కిరణ్మయి, సావిత్రి మహేశ్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, గుస్కజనార్ధన్ రెడ్డి, ఏ.భాస్కర్, సతీష్, శ్రీశైలం, బాలనరిసింహ్మ, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకై భూసారాన్ని కాపాడదాం

### తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి


అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త: భవిష్యత్ తరాలకు ఆహార సమస్య ఏర్పడకుండా ఉండాలంటే భూసారాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూసార సంరక్షణ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఇషా ఫౌండేషన్, ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డ్‌లు పట్టుకుని భూసారాన్ని పెంచుదాం, భూమిని రక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు పది లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు బీడుభూములుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్ తరాలకు ఆహార కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిని రక్షించుకునే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్‌యూనియన్ పాఠశాల ప్రిన్సిపాల్ పి.స్వర్ణలత, ఇషా ఫౌండేషన్ సభ్యులు ప్రియదర్శిని, అభిరాం, రేఖ, అఖిల్, చక్రవర్తి, పాఠశాల సిబ్బంది కృష్ణవేణి, వందన, ప్రతిభ, అనురాధ, భాస్కర్, విజయ్‌కుమార్, సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అరికెపూడి గాంధీకి శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతల అభినందనలు


గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు నేతలు

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వివేకానందనగర్‌లోని వారి నివాసంలో మంగళవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ, శాలువాతో తస్కరిస్తూ అభినందనలు తెలిపారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నామీద విశ్వాసం ఉంచి మూడవసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటానని, నన్ను వెన్నంటి నడిపించిన కెసిఆర్, కెటిఆర్‌లకు, పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. మరింత బాధ్యతతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, కాశినాథ్‌యాదవ్, జి.సమ్మారెడ్డి, లద్దె నాగరాజు పాల్గొన్నారు.

### సాయుధ రైతాంగ పోరాట యోధుడు మల్లు వెంకట నర్సింహారెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త: వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, రైతు సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మల్లు వెంకటనర్సింహారెడ్డి 19వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నేతలు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ మల్లు వెంకటనరసింహారెడ్డి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాంనవాబు, జమీందారులకు, జాగీరుదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు వెంకటనర్సింహారెడ్డి అని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నీటిపారుదల సమస్యలపై ఉద్యమాలు నిర్మించారని, ఎస్ఎల్‌బిసి, కాకతీయ కాలువ రెండో దశ సాధనకు నిర్విరామంగా ఉద్యమించారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలలో భాగస్వాములయ్యారని, వివిఎస్.స్ఫూర్తితో నేడు రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐక్య ఉద్యమాల ద్వారా పోరాడి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడఉ ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌నాయక్, రాగిరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన కాలేరు వెంకటేష్‌ను అభినందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ప్రజల ఆశీస్సులతోనే ఘన విజయం: కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడంతోనే గ్రేటర్‌లో గౌరవప్రదమైన స్థానాలను కట్టబెట్టారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. అంబర్‌పేట శాసనసభ్యుడిగా రెండోసారి భారీ మెజార్టీతో విజయం సాధించిన కాలేరు వెంకటేష్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు బస్తీలు, కాలనీలకు చెందిన ప్రతినిధులు పెద్ద ఎత్తున చేరుకొని ఎమ్మెల్యే కాలేరుని శాలువాలు, పూల మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోనే తాను ఘన విజయం సాధించినట్లు తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గం ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంచందర్‌రాజు, దాత్రిక్ నాగేందర్ బాబ్జి, భరత్‌చంద్ర, బబ్లి సింగ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న అడిషనల్ డిసిపి వెంకటరమణ, కాచిగూడ ఎసిపి శ్రీనివాస్‌లు, చిత్రంలో మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి, రచ్చ శ్రీనివాస్

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం మంగళవారం గోల్నాకలో ఘనంగా జరిగింది. సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాచకొండ అడిషనల్ డిసిపి వెంకటరమణ, కాచిగూడ ఎసిపి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులను, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను శాలువతో సత్కరించారు. అలాగే రచ్చ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రచ్చ శ్రీనివాస్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తివంతంగా ఉంటాయని కొనియాడారు.

### కృష్ణారావు హ్యాట్రిక్ విజయానికి దోహదపడిన వారికి కృతజ్ఞతలు

#### కూకట్‌పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృషి చేసిన కార్పోరేటర్లు, ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవయే పరమావధిగా భావించి గడిచిన ముప్పైఐదు సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మాధవరం కృష్ణారావుకి మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటామని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని నాయకునిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

### ఎమ్మెల్యే వివేకానందకు శుభాకాంక్షలు తెలిపిన

## నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


వివేకానందను శాలువాతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

పేట్ బషీరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రధాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద గెలుపుతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు గత రెండు రోజులుగా పండగ వాతావరణ నెలకొంది. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు కప్పి బొకెలు అందజేస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ ఎమ్మెల్యే కెపి వివేకానందకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఏ నాయకుడికి ఇవ్వని అపూర్వ మెజార్టీని అందించి నన్ను ఆశీర్వదించారని, రానున్న ఐదేళ్ళకాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాకు ఇంతటి భారీ మెజార్టీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజల రుణం జన్మలో తీర్చుకోలేనిదన్నారు. ఈ విజయోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 5ప్రభాతవార్త: తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులందరికి టిఎన్‌జిఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఉద్యోగుల పక్షాన అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు రానున్న రోజుల్లో నూతన ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఆశాభావం వ్యక్తం చేస్తూ నూతన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ టిఎన్‌జిఓ యూనియన్ సహకరిస్తుందన్నారు.



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు ఉషారాణి, పత్తి ప్రవీణ్, సీనియర్ నాయకులు మహ్మూద్ అలీ, రాజ్‌కుమార్, ముసానతక్, జితేందర్, నాగరాజు, ఆనంద్ తదితరులు

# తెలంగాణ రాష్ట్రానికి మాదిగలను సిఎంగా చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న భూమన్నమాదిగ

సైఫాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి మాదిగ అభ్యర్థిని సిఎంగా చేయాలని పలు మాదిగ సంఘాలు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశాయి. 64 సీట్లలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సిఎంగా చేసి సామాజిక న్యాయం పాటించాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు కొక్కర భూమన్నమాదిగ, తెలంగాణ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండరా అధ్యక్షుడు జన్ను కనకరాజుమాదిగ కోరారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేవేళ్ళ డిక్లరేషన్ అమలు చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకురావాలని, దళిత బంధు పథకానికి పేరు మార్చి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే రాష్ట్ర మంత్రి పదవులు, ఇతర ఛైర్మన్ పదవులు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి హామీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, మాదిగ ఉప కులాలకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

**దళితుడ్ని సిఎంగా చేయాలి..** కెసిఆర్ దళితుడ్ని సింఎగా చేయలేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు నేడు అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో దళితుడ్ని సిఎంగా చేయాలని తెలంగాణ బిసి సిఎం సాధన సమితి ఛైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. దళితులు కేవలం డిప్యూటి సిఎం పదవికే అర్హులా ? సిఎం పదవికి అర్హులు కారా ? అని వారు ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి పదే పదే మాట్లాడే కాంగ్రెస్ నాయకులు దీనికి రెడ్ల ముఖ్యమంత్రి కావడమే ప్రజాస్వామ్యమా అని వారు ప్రశ్నించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వర్థిల్లాలంటే మేజారిటిగా ఉన్న దళిత బహుజనులను ఎంగా చేయాలని కోరారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే దళిత బహుజనుల ఓట్లే కారణమన్నారు. దళితుడ్ని సిఎంగా చేసి కాంగ్రెస్ పార్టీ దేశంలో రోల్ మోడల్‌గా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్.సుదర్శన్, రామస్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తెచ్చిన ఘనతే రేవంత్‌రెడ్డిదే

### ఎంపిటిసి, జెడ్‌పీటీసీ, కార్పొరేటర్స్ యూనైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి

చిక్కడపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకురావడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో అన్ని ప్రాంతాలలో పర్యటించి పార్టీ గెలుపుకోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని ఎంపిటిసి, జెడ్‌పీటీసీ, కార్పొరేటర్స్ యూనైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి అన్నారు. చిక్కడపల్లిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ సలహాదారు తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి, కల్లెపు చంద్రన్న ప్రసాద్, జి.శ్రీహరి, భాస్కరాచారితో కలిసి ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సిఎం అవడానికి అన్ని అర్హతలున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 65 సీట్లు రావడంలో ప్రజల్లో ఆయనకు ఎనలేని పేరు సంపాదదించారని, మెజారిటీ ప్రజలు కూడా సీఎం కావాలని కోరుకోవడంలో తప్పేమిలేదన్నారు. వెంటనే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును ప్రకటించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి క్లిష్టపరిస్థితుల్లో కెసిఆర్ దొర అహంకారాన్ని గద్దె దించేందుకు 4కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పగ్గాలను రేవంత్‌రెడ్డి చేపట్టారని అన్నారు. అంతేఉత్సాహంతో పార్టీకి 65 సీట్లతో విజయకేతనం ఎగురవేసిందని, ఈ ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, ఉద్యమకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కుల, మత వర్గాల సమస్త ప్రజానికం అంతా రేవంత్‌రెడ్డినే సిఎంగా చేయాలని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను సమర్ధవంతంగా అమలు చేయాలని కోరారు. 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి కృషి చేస్తామన్నారు.



కేటీఆర్,కవితలకు అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య, సోదరి నివేదిత

## కెటిఆర్, కవితలకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే లాస్య

కంటోన్మెంట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే లాస్య నందిత బారీ మెజార్టీలో విజయం సాధించినందుకు సోమవారం రాత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్),ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాస్య అక్క నివేధిత, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జిలు గజ్జెల నాగేశ్, ఎం.ఎన్.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పిస్తున్న దేవర వంశి

మెహిదీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని బిజెపి కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు దేవర వంశి అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనా రోగాలు దరిచేరవన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ హీరానగర్‌లో పేరుకుపోతున్న చెత్తతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుకున్న దేవర వంశి జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి హీరానగర్‌లో పర్యటించారు. చెత్త కుప్పలను తొలగించి పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..స్థానిక ప్రజలు చెత్తను రోడ్ల మీద వేయవద్దన్నారు. దీంతో మనకే ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ఇంట్లోని చెత్తను పడవేయడానికి ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్త డబ్బాలను తప్పనిసరిగా వాడాలని సూచించారు. చెత్తను తరలించే వాహనాలలోనే చెత్తను వేసి చెత్త రహిత కాలనీగా మార్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆయన నాయకులు సుధాకర్ యాదవ్, జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## పద్మారావు గౌడ్‌కు అభినందనలు తెలిపిన కార్పోరేటర్ లింగాని ప్రసన్న



కంటోన్మెంట్,డిసెంబర్ 5 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో గెలుపొందిన అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావు గౌడ్‌కు అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పద్మారావు గౌడ్ నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు మిఠాయి తినిపించి, శాలువాలు కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పెండెం మనోహర్, వసంత, పొన్నాల రాజు, ఎం.ఇస్మయిల్, మహ్మద్, గౌస్, నర్సింగ్, దేవయ్య, అయోధ్య, రామస్వామి, మోహన్, సుజాత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## దానంను అభినందించిన కాటూరి రమేష్



ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దానం నాగేందర్‌ను జూబ్లీహిల్స్ డివిజన్ బారాస నాయకులు కాటూరి రమేష్ అభినందించారు. మంగళవారం దానం నాగేందర్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, బొకె ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే దానం నాగేందర్ అని కొనియాడారు. ఆరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన రియల్ హీరో ఎమ్మెల్యే దానం నాగేందర్ మరెన్నో మైలురాళ్ళు దాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటూరి రమేష్‌తోపాటు ఎండి గౌస్, భవాని రమేష్, ఎం.నాగేష్, బెంజిమెన్, ఉదయ్ కిరణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 5ప్రభాతవార్త:తెలంగాణ భజరంగ్‌సేనా,ప్రతిమ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కోఠి ఫిరోజ్‌గాంధీ పార్కులో వాకర్స్‌కు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో బిపి,షుగర్,జనరల్ వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,ప్రతినిధులుహన్‌మంత్‌రావు,విజయ్‌రమేష్, బాస్కర్‌రెడ్డి,పాండ్యా,ప్రతిమ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌ను కలిసిన సగర సంఘం నాయకులు

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 5, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో మూడవసారి విజయం సాధించిన ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌ను మంగళవారం జగద్గిరిగుట్ట సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సగర సంఘం అధ్యక్షులు ఆర్.కె దయాసాగర్ ఆధ్వర్యంలో వివేకానందగౌడ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి విషయంలో రాజీ పడ కుండా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉం టున్న వివేకానందగౌడ్ హ్యాట్రిక్ కొట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర సగర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస సాగర్, నాయకులు ఏ.కొండయ్య సాగర్, ఎం.రామకృష్ణసాగర్, జి.సత్తెన్న సాగర్, డి. శ్రీరాములు సాగర్, వెంకటరమణ సాగర్, ఆంజనేయులు సాగర్, కృష్ణ సాగర్, వెంకటేష్ సాగర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానందను సన్మానిస్తున్న సగర సంఘం సభ్యులు

**అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ**

పేట్ బషీరాబాద్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులుగా హ్యాట్రిక్ విజయం సాధించి మూడవ సారి గెలిచిన కెపి వివేకానందను మంగళవారం జీడిమెట్ల డివిజన్ మీనాక్షీ ఎస్టేట్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే కెపి వివేకానందను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీనాక్షీ ఎస్టేట్ కాలనీ కార్యదర్శి చెన్న రాజేష్, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, బానురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి క్యూఎస్ఐ గౌజ్ డైమండ్ రేటింగ్ సాధించిన విఎన్ఆర్ విజెఐఈటి



నిజాంపేట్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో క్యూఎస్ఐ-గౌజ్ సంస్థ ద్వారా సమగ్ర స్థానంలో డైమండ్ రేటింగ్‌ని సాధించింది. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ నగరంలో జరిగిన క్యూఎస్ఐ గౌజ్ ఇండియా అకాడమిక్ ఫోరం జాతీయ స్థాయి కార్యక్రమంలో క్యూఎస్ఐ గౌజ్ సంస్థ సీఈఓ డాక్టర్ అశ్విన్ ఫెర్నాండేజ్, సీఓఓ రవీన్ నాయక్ చేతుల మీదుగా విఎన్ఆర్ విజెఐఈటికి గుర్తింపు పత్రాన్ని అందజేశారు. విజ్ఞాన జ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జాస్తి శేషగిరిరావుతో సహా విఎన్ఆర్ విజెఐఈటిలోని పిఏఏసి విభాగ పర్యవేక్షకులు డాక్టర్ బి.రవికుమార్, క్యూఎస్ రేటింగ్ సమన్వయకర్త డాక్టర్ ఎల్.వి.రజిని కుమారి ఈ సర్టిఫికెట్‌ని అందుకున్నారు. కళాశాల ప్రధానాధ్యాపకులు సి.డి.నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి 2019 -22 కాలానికి గాను డైమండ్ రేటింగ్ పొందిన ఏకైక ప్రయివేట్ ఇంజనీరింగ్ విద్యా సంస్థగా ఉన్న విఎన్ఆర్ విజెఐఈటి రెండవసారి కూడా రాష్ట్రం నుంచి ఏకైక డైమండ్ సంస్థగా గుర్తింపును సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. 2020 సంవత్సరంలో క్యూఎస్ఐ గౌజ్ సంస్థ నుంచి తమ కళాశాల ఈ లీడ్ గుర్తింపును కూడా పొందిం దన్నారు. బి. చెన్నకేశవరావు మాట్లాడుతూ విఎన్ఆర్ విజెఐఈటి గుర్తింపు స్థిరంగా సాధించడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు సాధించిన ఈ సమగ్ర డైమండ్ గుర్తింపు 2023-25కాలానికి వర్తించనున్నదని ప్లానింగ్, అప్రూవల్స్, అక్రిడిటేషన్స్, సర్టిఫికెషన్స్ (పిఏఏసి) విభాగాధిపతి డాక్టర్ రవి కుమార్ వివరించారు. క్యూఎస్ రేటింగ్ సమన్వయకర్త రజని కుమారి మాట్లాడుతూ క్యూఎస్ఐ గౌజ్ సంస్థ విఎన్ఆర్ విజెఐఈటిలోని స్థూలంగా ఏడు మౌలిక విషయాల్లోనే కాక అదనంగా రెండు ప్రత్యేక విషయాలను తమ సంస్థ ప్రగతిని పరిశీలించి ఈ రేటింగ్ కట్టబెట్టిందన్నారు. త్వరలో తమ సంస్థ పూర్తి స్థాయిలో ప్లాటినం రేటింగ్‌ని సాధించగలరని విజ్ఞాన జ్యోతి ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

నార్సింగి, డిసెంబర్ 5 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగో సారి విజయం సాధించిన తొలుకంటి ప్రకాశ్‌గౌడ్‌కు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని హైదర్షాకోట్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి, నాయకులు యాదిరెడ్డి, దశరథ్‌లతో పాటు వంద మంది కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి షాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ నా విజయంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి ధన్యావాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. నెల రోజుల పాటు రేయింబవళ్లూ కష్టపడి ఇంటింటి ప్రచారం, రోడ్‌షోలు, ర్యాలీలు చేసి కారు గుర్తుపై ప్రజలతో ఓట్లు వేయించిన ప్రతీ ఒక్కరూ నా మనస్సులో ఉన్నారని, వారందరికి అండగా నిలుస్తానని తెలిపారు. ప్రత్యర్థులు నాపై ఎన్ని అబాండాలు వేసినా, అసత్య ప్రచారాలు చేసినా ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతులను చేయడంలో బిఆర్ఎస్ నాయకులు చూపిన తెగువ మరిచిపోలేనన్నారు. ప్రజలకు మేలు చేసేందుకే నేను రాజకీయంలో ఉన్నానని, నాపై విశ్వాసం ఉంచి వరుసగా నాలుగో సారి కూడా భారీ మెజారిటీతో నన్ను గెలిపించుకున్న ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నా వద్దకు రావాలని, వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలంతా నా బలగమని, వారే నా బలమని మరోమారు నిరూపించారని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు.



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హైదర్షాకోట్ బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

## ఆధ్యాత్మికచింతన, ప్రేమతత్వానికి నిదర్శనం

**వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్**



డా. డి.శ్రీనివాసులును సన్మానిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎం.కె.రాము, నరసింహప్ప తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 5 ప్రభాతవార్త : ఆధ్యాత్మికచింతన, ప్రేమతత్వానికి, మానవత్వ విలువలకు మారుపేరు, నిదర్శనం పి.ఎల్.సంజీవరెడ్డి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. డా. పి.ఎల్.సంజీవరెడ్డి, ఆయన కుటుంబంతో ఉన్న అవినవభావ సంబంధాలను నెమరువేసుకుం టూ సంజీవరెడ్డి గొప్ప అధ్యాపకుడు, సాహిత్యవేత్త మహోన్నత ఐఎఎస్ అధికారి అయ్యారని కొనియాడుతూ కవుల్ని, కళాకారుల్ని, ప్రసిద్ధుల్ని, సినీ తదితర అన్నిరంగాల్లోని ఆత్మీయులను అభివృద్ధిలోకి తీసుకొచ్చి ఇతోధికంగా ప్రోత్సహించడం వారి కుటుంబలక్ష్యమని, ప్రేమించడం, ప్రేమను పంచడం, ప్రేమపాత్రులను ఆశీర్వదించడం వంటి లక్షణాలున్న కుటుంబమూ వీరిదేనని స్పష్టం చేశారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వహణలో మంగళవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదాయపన్నుశాఖ మాజీ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహప్ప సభాధ్యక్షతన డా. పి.ఎల్.సంజీవరెడ్డి 83వ జయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆత్మీయ అతిథులు సంస్థ అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, వ్యాఖ్యాత ఎం.కె.ఆర్.ఆశాలత, పైడి సందీప్‌కృష్ణ, శ్రీనివాస్ యాదవ్‌తోకలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ స్పెషన్ చీఫ్ సెక్రటరీ డా. డి.శ్రీనివాసులును ఘనంగా డా. పి.ఎల్.సంజీవరెడ్డి స్మారక సత్కారం కావించారు. ముందుగా ఎం.కె.రాము స్వాగతోపన్యాసం కావించారు. సభకుముందు ఎరగొల్ల శ్రీనివాస్‌యాదవ్ బృందంచే హరికీర్తనాచార్య అన్నమాచార్య గీతాలగానం ఆధ్యాత్మికతను రేకెత్తించి ఆహుతులను భక్తిమార్గంలో తన్మయుల్ని చేసింది.

### బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఎర్రవల్లిలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నివాసంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు మూడవసారి విజయం సాధించిన అరికెపూడి గాంధీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## కంటోన్మెంట్ ప్రజలు అండగా ఉంటా ఎమ్మెల్యే లాస్య

కంటోన్మెంట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజల ఆదరాభిమానాలు,బిఆర్ఎస్ శ్రేణుల సమిష్టి కృషితోనే బారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, తన విజయానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలందరికి ఎల్లప్పుడు అండగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. లాస్య నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు మంగళవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్ కుమార్, భాగ్యశ్రీలతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, మహిళా సంఘాల ప్రతినిధులు తరలివచ్చి లాస్యకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం బహుజన ఉద్యమకారులకు ఇండ్లు

## నిర్మించి ఇవ్వాలి: డిజెఎస్ అధ్యక్షులు బొజ్జ యాదగిరి



నాచారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం హామి ఇచ్చిన మేరకు బహుజన ఉద్యమకారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి విజ్ఞప్తి చేశారు. నాచారంలో నిర్వహించిన డిజెఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బొజ్జయాదగిరి మాట్లాడుతూ తాను ఉప్పల్ అసెంబ్లి ఎన్నికల్లో పాల్గొనడం జరిగిందని, తనకు ప్రజలు,నాయకులు, కార్యకర్తలు మంచి ఆదరణ చూపారని వారందరికి కృతజ్ఞతలన్నారు. తాను ఎల్లప్పుడు ప్రజా సేవలో ఉంటానని చెప్పారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బిఎల్ఆర్‌కు, అదేవిదంగా అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో డిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె సంపత్, డిజెకెవి అధ్యక్షుడు బొజ్జ రమేష్, కార్యదర్శి బావండ్ల పల్లి, డిజెఎస్ బీసీ రాష్ట్ర నాయకుడు ఎద్దునూరి సంపత్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చేర్యాల బాలయ్య తధితరులు పాల్గొన్నారు.

## అండగా నిలిచిన ప్రజలందరికి కృతజ్ఞతలు

**లోపాలు సరి చేసుకొని మరింత కసిగా పని చేద్దాం : తోకల శ్రీనివాస్‌రెడ్డి**



నార్సింగి, డిసెంబర్ 5 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలలో అండగా నిలిచి, కమలం గుర్తుపై విలువైన ఓట్లు వేసిన ప్రజలందరికి రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 20.రోజులు తమ సొంత పనులన్నీ వదిలి, నా గెలుపు కోసం రేయింబవళ్లూ కష్టపడ్డ బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులందరికి ధన్యావాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారం, భారీ ర్యాలీలు, రోడ్‌షోలను విజయవంతం చేయడంలో బిజెపి నాయకులు ఎంతో శ్రమించారన్నారు. ముఖ్యంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రోడ్‌షోకు వేలాది మంది బిజెపి కార్యకర్తలు, అభిమానులు తరళి రావడం, ఇసుకేస్తే రాలనంత జనం పాల్గొనడం, మిద్దెలు, మేడల పై నిలబడి మద్దతు తెలుపడం మరిచి పోలేనన్నారు. గండిపేట్, రాజేంద్రనగర్, శంషాబాద్ మూడు మండలాలో నేను ఎక్కడ ప్రచారం నిర్వహించినా సాదరంగా ఆహ్వానించి, తిలకం దిద్ది, మంగళహారతులిచ్చి అక్కున చేర్చుకున్నారని తెలిపారు. యువకులు ఇచ్చిన ఉత్సాహం, పుర ప్రముఖుల ఆశీర్వాదాలు, సూచనలు జీవితాంతం గుర్తుంచుకుంటానని తెలిపారు. రాజకీయంలో గెలుపు ఓటములు సాధారణమని, ఓడినా-గెలిచినా నాకు అండగా నిలిచిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు నేను అండగా ఉంటానని తోకల స్పష్టం చేశారు. ముఖ్యంగా బిజెపి శ్రేణులు అధికార పార్టీ నేతల బెదిరింపులు, హెచ్చరికలను సైతం లెక్క చేయకుండా వారివ్వజూపే డబ్బుల కట్టలకు లొంగకుండా నా వెన్నంటి ఉన్నారని తెలిపారు. మనందరి కష్టఫలం మనలను రెండో స్థానంలో నిలిపిందన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీలో బిజెపిని 16.వేల ఓట్ల నుంచి 90.వేల ఓట్లను సాధించే స్థాయికి తీసుకెళ్లామన్నారు. బిజెకి వచ్చిన ఓట్లను చూసి అధికార పార్టీ నాయకులు ఖంగు తిన్నారన్నారు. తొలిసారి బరిలో నిలిచినా చాలా మంది నేను ఎప్పుడూ చూడని వాళ్లు సైతం నాకు అండగా నిలిచి, ఆశీర్వదించారన్నారు. ఈ ఎన్నికలు తనకు చాలా అనుభవాలను నేర్పాయని, ఎక్కడెక్కడ తప్పటడుగులు వేశానో తెలియజేశాయని, భవిష్యత్తులో వీటన్నింటిని పునరావృతం కాకుండా చూసుకొని, పక్కా ప్రణాలికను రూపొందించుకొని, విజయమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. రాజేంద్రనగర్ నియజోకవర్గంలో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు పార్టీలోని సీనియర్, జూనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలందరి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకెళ్తామన్నారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, అన్ని వేళలా నేను అండగా నిలుస్తానని తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

## పాశ్చాత్య నాటకరంగంపై పట్టున్న చాట్ల శ్రీరాములు



చాట్ల శ్రీరాములు ప్రతిభా పురస్కారాన్ని సాంబశివరావుకు ప్రదానం చేస్తున్న కిషన్‌రావు, కృష్ణయ్య, సోమేశ్వరరావు, కామేశ్వరరావు

నాంపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త : ఆధునిక నాటక సరికొత్త దిశానిర్దేశిగా, నాటకానికి ప్రయోగపు రంగులు అద్ది, రూప పరిణామానికి సరికొత్త శ్రీకారం చుట్టి రంగస్థల సినీనటుడుగా, దర్శకునిగా, రచయితగా, ప్రయోక్త, పాశ్చాత్య నాటకరంగంపై సంపూర్ణ పట్టున్న మహోన్నతుడు చాట్ల శ్రీరాములు అని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. రంగస్థలంపై వివిధ భూమికలు పోషించిన డా. చాట్ల శ్రీరాములు 92వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక రంగస్థల సంస్థ రసరంజని, చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో డా. ఎస్.ఎన్.మూర్తి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు ఆత్మీయ అతిథులు తనికెళ్ళ భరణి, బుర్రా సాయిమాధవ్, ముట్నూరి కామేశ్వరరావు, బి.ఎం.రెడ్డి తదితరులతో కలిసి చాట్ల శ్రీరాములు ట్రస్ట్ 1999 నుండి ఒక నాటకరంగ విశిష్టునకు ప్రదానంచేస్తున్న చాట్ల శ్రీరాములు ప్రతిభా పురస్కారం, 15వేల రూపాయల నగదు బహుమతిని ఈ సంవత్సరం ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, పరిశోధకుడు, అధ్యాపకుడు డా. కందిమళ్ళ సాంబశివరావును ఘనంగా సత్కరించి అందించి ఎంతగానో అభినందించారు. సభకుముందు యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ అక్కల తామేశ్వరయ్య రచన, వి.సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన బూడిద హాస్యనాటిక అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను కడుపుబ్బ నవ్వించి ఆనందలోకంలో విహరింపజేసింది.



**కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో గల బాలానగర్ డివిజన్‌లోని కళ్యాణ్ నగర్ కట్ట మైసమ్మ దేవాలయంలో బిజెపి స్టేట్ కౌన్సిలర్ మెంబర్ సురేందర్‌రెడ్డి గురుస్వామి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని మంగళవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం, స్వాములు అన్నదాన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు.**


**IN THE COURT OF THE HON'BLE MV ACT CUM HON'BLE XII ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD. MVOPO.NO.599 OF 2020**

Between:
Sri.M.Harshavardhan ...Petitioner
AND
Kannamalla Nagarjuna and others ...Respondants

To,
Kannamalla Nagarjuna S/o. Late.K.Mallesham, aged: 34 Years, Occ: Owner of Car Br No.TS-08, GF-660 Maruthi Suzuki/Alto 800 Car R/o. H.No.9A, Ayyappa Colony, Dammaiguda, Keesara Mandal, Medchal-Malkajgiri District-500083.

Plz take Notice that in the above Matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation and the same is posted for your appearance on 08-12-2023. You are advised to appear on **08-12-2023 at 10.30 a.m** before the above said court either in person or through an Advocate, failing which the case will be decided Ex Parte.

**(By the Order of the Court)**
**M/s. KOKA. SRINIVASA KUMAR**
**M.PREMNATH**
**V.POTHANNA,**
Advocates.
Plot No.1, Sitharam Nagar, Staff Road, Sikh Village, Secunderabad-500009.
**Mobile No.7396241325**
**Counsel for Petitioner**

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD O.S.NO.4184 OF 2023**

Between:
Canara Bank, Malakpet Branch, Hyderabad ...Plaintiff
AND
Smt Mutaher Asma ...Defendant

TO,
Smt Mutaher Asma, W/o Mohammed Esa Mohiuddin, Aged about 37 years, Occ: Business, R/o. 16-9-437/1/2, Old Malakpet, Hyderabad- 500036. Ph.No. 7997149629.

Take Notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.2,78,982/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **18th December, 2023, at 10.30am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

**//By Order of the Court//**
**N.VENUGOPALA RAO,**
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, S.R.L.Colony, Kothapet, Hyderabad.
**Cell:98492 64568.**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **MR. DUPUGUNTLA LAXMI NARAYANA,** S/o. Late D.Mastan Rao, aged about 65 years, Occ:Business, R/o.13-6-429, Kanaka Durga Colony, Coca Cola Depot Backside, Karwan, is the owner of House bearing Municipal No.13-6-429, admeasuring 244 Sq.yds., out of 705 Sq.yds., situated at now known as Kanaka Durga Colony, Gudi malkapur, Hyderabad, T.S., having acquired vide a Deed of Partition registered as document No.1441/2020 dt.29.02.2020 entered between Mrs.D.Laxmi, Mr.D. Laxminarayana and Mr.D.Prem Kumar. My client submits that after the demise of their mother Late.Mrs.D.Kankamma the said Partition deed was registered without obtaining a legal heir certificate from the competent authority based on a Notarised Affidavit. My client has assessed the House No.13-6-426/C/3, vide PTI No.1131300889 with GHMC evident vide Property Tax receipt issued by GHMC as his share and no other person has any right over the said property, and has approached the DBS bank for a loan by depositing the Partition Deed. Hence as advised I have published this public notice for calling for any objections, interest, right title over the said property. If any person/persons, who is having any objections, claim, interest, right over the said property may approach the undersigned within 7 days from the date of this publication, my client will proceed further after 7 days, and will not entertain any objections after the prescribed time.

**MR.J.MADHU**
Advocate,
Opp. Secunderabad Nursing Home Hospital,
West Marredpally,
Secunderabad - 500026
**Mobile – 9701491434**

**IN THE COURT OF V SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT :: HYDERABAD E.A.NO. 266 OF 2023 IN E.P.NO. 136 OF 2023 IN OS NO 208 OF 2017**

**Between :**
Sri S.Satyanandam, S/o. Late S.Ramaiah, H.No.1-7-510/13/2 Hari Nagar, Musheerabad, Hyderabad-500 020.
**...Petitioner/Decree Holder**
**AND**
Residence Address :- Smt. Sivagami W/o. Subrahmanyam H.No.3-6-361/72 Quarter No.72. Ground Floor, Oil Seeds Quarters. OPP: CGHS Dispensary No.5 Himayath Nagar, Hyderabad-500 029 (VACATED).
**...Respondent/Judgment Debtor**

To:
Residence Address :- Smt. Sivagami W/o. Subrahmanyam H.No.3-6-361/72 Quarter No.72. Ground Floor, Oil Seeds Quarters. OPP: CGHS Dispensary No.5 Himayath Nagar, Hyderabad-500 029 (VACATED).
**...Respondent/Judgment Debtor**

The Decree Holder has filed EP for recovery of Rs.4,50,450/-, and for deposit of withheld amount Rs.3,39,100/- U/O 38 Rule (5) R/W Order 21 Rule 46-A of CPC, by attachment of Terminal benefits of Judgment Debtor No.1. The Decree Holder has filed a petition for deposit of amount withheld by the Garnishee and the Honourable V Senior Civil Judge CCC Hyderabad, ordered Notice to the sole Judgment Debtor. The Court issued a Notice to you which you have evaded to receive. Take Notice that the above said EP is posted on 20-12-2023, at 10-30am for your appearance. You are hereby called upon to appear before the Court on the above said date in person or through Advocate, otherwise the case will be heard and decided ex-parte.

**(By order of the Court)**
**T.Mukundam**
**AP/1318/2014**
**Advocate**
Flat No.G-1, H.No.4-6-93/6/2/MR, Tejeswinagar, Main Road Attapur, RR Dist, Hyderabad-500 048.
**Mobile No: 9396936655**

## ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కాలనీల అధ్యక్ష కార్యదర్శుల సన్మానం



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న నియోజకవర్గ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు

**వనస్థలిపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసన సభ్యులుగా మరోసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని నియోజక వర్గ పరిధిలోని పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు సుధీర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఈ రోజు క్యాంపు కార్యాలయంలో ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్నీ మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఆశీర్వదించారు అభివృద్ధి చేస్తా : సబిత



సబిత ఇంద్రారెడ్డిని సన్మానిస్తున్న సునీతరెడ్డి, శైలజరెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మంత్రిగా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో కోట్లాదిరూపాయలతో అభివృద్ధి చేశానని నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని గుర్తించి ఆశీర్వదించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ స్పైసీ హబ్ హోటల్లో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సబితాఇంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు తనకు వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి మంత్రంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. తాను చేస్తున్న అభివృద్ధిని గుర్తించి ప్రజలు ఎన్నికలలో మద్దతు తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పటేల్ సునీతరెడ్డి, పెండ్యాల నగేష్, చామల శైలజారెడ్డి, పుష్పలతరెడ్డి, స్వప్నరెడ్డి, కవిత, గొడుగు శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి : విజయరంగ



సబిత ఇంద్రారెడ్డికి పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న విజయరంగ

**ఎల్‌బినగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలోనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని లయన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్, లైన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదయ్యగౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మహేశ్వరం నియోజక వర్గంనుంచి ఘన విజయం సాధించిన బిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని లయన్స్‌క్లబ్ మల్టిపుల్ 320, వాకర్స్ అసోసియేషన్ తరపున మంగళవారం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి కారణంగానే ప్రజలు మరోసారి ఆమెకు అండగా నిలిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకులకు ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు.

## టిపిసిసి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి : డివిజన్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం శుభ సూచకమని చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేసి అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తెలంగాణలో అవినీతిదొరల పాలనపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ తీసుకున్న నిర్ణయంతో బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు తోకముడిచాయన్నారు.

## ఘనంగా ఓల్డ్ మలక్‌పేటలో ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు : బాబు సుదర్శన్



పూజలు నిర్వహిస్తున్న బాబు సుదర్శన్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలను బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 2వ తేదీనుండి మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాబు సుదర్శన్ మాట్లాడుతూ ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలను మూడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. చివరి రోజు ఉదయం గణపతి పూజ, మూలమంత్ర హవనం, శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి ధ్వజ స్థంభ మంత్ర ప్రతిష్ఠ, బలి ప్రధానం తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అమర్ నాథ్, నరసింహరావు, చుక్క కృష్ణ, వెంకటేష్, బాబాగౌడ్, బజరంగ్ ప్రసాద్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక శుభాకాంక్షలు



సబితారెడ్డికి అభినందనలు తెలుపుతున్న బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక నాయకులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన సబితా ఇంద్రారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షుడు మంగు రాఘవరావు ఆధ్వర్యంలో సబితారెడ్డి నివాసానికి తరలివెళ్ళిన సభ్యులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛానిచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కొటార్, చక్రవర్తుల జగన్మోహనాచార్యులు, దేరం భాస్కర్‌శర్మ యాదగిరిరావు, వేముల రాజేశ్వరశర్మ, విరాట్ స్వరూప్, సుకన్య, ఆదిత్య శర్మ, వినోద్, వంశీ, వేణుగోపాల్, ఉమా శంకర్, మధుసూదన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవి... కార్పొరేటర్ శాంతిశేఖర్



కార్మికులకు పిపి కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పేర్కొన్నారు. డివిజన్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం డివిజన్‌లో పిపికిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్‌యాదవ్, కట్ట బుచ్చన్నగౌడ్, జవాన్ కృష్ణ, ఎస్‌ఎఫ్‌ఏలు యాకస్వామి, శ్యామల రాజేష్, నరేష్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నేతల సత్కారం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి సత్కరిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 5 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చిందని, పార్టీ నేతలు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ చేపట్టిన దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

**ఉప్పల్ డివిజన్ నేతలు సత్కారం :** ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం బిఆర్‌ఎస్ ఉప్పల్ డివిజన్ నేతలు అరటికాయల భాస్కర్, పంగ మహేందర్‌రెడ్డి, జెల్లి మోహన్ తదితరులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు ఎంతో కృషి చేశారని, పార్టీ కోసం పనచేసిన వారిని తగు గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. త్వరలోనే అన్ని డివిజన్ నేతలతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఘన సన్మానం



బిఎల్‌ఆర్‌ను సన్మానిస్తున్న నాచారం సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు

**నాచారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఉప్పల్ నూతన ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డిని నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్ ప్రతినిధులు నాచారంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్‌తో పాటు పలువురు బిఎల్‌ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకులు ప్రీతిరెడ్డి, ఆదిలక్ష్మి, సుఖపాల పద్మావతి, సుజాత, నిర్మలరెడ్డి, అజ్మీరాబేగం, జ్యోతి, సమీన్, జయమ్మ, సరస్వతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న కొశికె ఐలయ్య



అమ్మవారి మొక్కు తీర్చుకుంటున్న కొసికె ఐలయ్య తదితరులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ వేసినప్పటి నుండి ఎమ్మెల్యేగా గెలుపొందేవరకు రంగన్న అడుగుజాడల్లో నడుస్తూ ఆయన విజయానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ముఖ్యపాత్ర పోషించిన 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య మల్‌రెడ్డి రంగారెడ్డి గెలవాలని మొక్కిన మొక్కుబడిని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాసాబ్ చెరువు వద్ద ఉన్న కట్ట మైసమ్మ గుడి వద్ద మొక్కుబడి చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమంత్‌గౌడ్, వేముల శంకర్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులు వైద్యులతో సమానం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



పారిశుద్ధ కార్మికులకు కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

**కుషాయిగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసి పారిశుద్ధ కార్మికులు వైద్యులతో సమానమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పెట్ హెచ్ బీ కాలని డివిజన్ వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌తో కలిసి పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేసారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛ్ నగరంగా ఉంచడానికి కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు విధి నిర్వహణలో భాగంగా వారి ఆరోగ్య దృష్ట్యా ఈ కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా వీరి పని తీరు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, ఎస్‌ఎఫ్‌ఏలు, జవాన్లతో పాటు స్థానిక నాయకులు బోదాసు రవి, శశిరాజు, నవీన్‌గౌడ్, శంకర్, కన్నయ్య, నరేష్, శేఖర్‌గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి ఛీప్ రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ నేత పరమేశ్వర్‌రెడ్డి బేటి



రేవంత్‌రెడ్డితో బేటి అయిన కాంగ్రెస్ పార్టీ నేత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 5 ప్రభాతవార్త :** పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో మంగళవారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి బేటి అయ్యారు. నగరంలోని హోటల్ ఎల్లాలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ తీరును వివరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు తిరుగులేదని, పార్టీ కోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేశారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి : ఉప్పల్ కురుమ సంఘం నేతలు




సమావేశంలో ప్రసంగిస్తున్న ఉప్పల్ కురుమ సంఘం నేతలు గొరిగె మల్లేష్

**ఉప్పల్, డిసెంబరు 5 ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గం నుంచి గెలుపొందిన బీర్ల ఐలయ్య కురుమకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని ఉప్పల్ కురుమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొరిగె రమేష్, అధ్యక్షుడు రేవు కృష్ణయ్య కురుమ, గొరిగె పెద్ద మల్లేష్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు గొరిగె ఐలయ్య కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు జన్ని రఘు కురుమ మాజీ అధ్యక్షుడు బి.శ్రీశైలం, జోన్ యువత అధ్యక్షుడు బండారి మంజుల, సోము బాలమణి, మోటే నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురుమ కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్నారని, కురుమలకు తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి సీట్లు ఇచ్చిందని, వీరిలో బీర్ల ఐలయ్య సుమారు 50వేల మెజార్టీతో గెలిపించారని తెలిపారు. కేబినెట్‌లో కురుమలకు పదవులు ఇవ్వాలని, దీనిపై కాంగ్రెస్ అధినేతలకు విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కురుమ సంఘం నేతలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భేటీ



కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**ఉప్పల్, డిసెంబర్ 5 ప్రభాత వార్త :** మాజీ సీఎం అపధర్మ సీఎం కేసీఆర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, పార్టీ ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కెసిఆర్ ఆశయ సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు ఉప్పల్ ప్రజల సంక్షేమానికి తన వంతు పాటుపడతానని ఆయన పేర్కొన్నా రు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు దైవ సందేశంతో సక్రమ మార్గంలో నడవాలి : పాస్టర్ సుకుమార్

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రజలు దైవసందేశంతో సక్రమ మార్గంలో నడవాలని పాస్టర్ సుకుమార్ పేర్కొన్నారు. మంగళవారం నేరెడ్‌మెట్‌లో పాస్టర్ విక్టర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఫెయిత్ హోప్ అండ్ లవ్ మినిస్ట్రి ప్రారంభోత్సవ సభ నేరెడ్‌మెట్ స్వాగత్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ సుకుమార్‌తో పాటు పలువురు చర్చి పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం విజయ కోర్నెలెస్ గీతాలను ఆలపించారు. బి మేరి జ్ఞాపకార్థ సందర్భంగా 25సంవత్సరాల దేవుడి సేవను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, సేర్ల అనిల్, విక్టర్ మాథ్యూ, స్వర్ణలత, జోసెఫ్, పద్మరావు, సామెల్ పాల్, అబ్రహం, ఎస్తేర్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యంగిరా దేవాలయంలో సబిత పూజలు



పూజలు నిర్వహిస్తున్న సబితాఇంద్రారెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్‌లోని శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నిర్వాహకుడు మునిపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా సబితకు అమ్మవారి ఫోటోను కానుకగా అందజేశారు. అదేవిధంగా ఇన్‌కమ్‌టాక్స్ కాలనీలో కార్తీక మాసంలో సందర్భంగా లక్ష్మీనారాయణ స్వరూపం రాగిచెట్టు, వేపచెట్టుకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు సబితాఇంద్రారెడ్డిని వేదమంత్రాలు చదువుతూ ఆశీర్వచనం చేశారు. అదే విధంగా అల్కాపురి పార్కులో జరిగిన వనభోజనంలో సబిత పాల్గొని కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురుకుండ్ల అరవింద్‌శర్మ, వక్కలంక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపిన రామారావు



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కొత్త రామారావు

**కుషాయిగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంకోసం అహర్నిశలు కృషి చేసే ప్రజానాయకుడు బండారి లక్ష్మారెడ్డిని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు అభినందనలు అని మాజీ కార్పొరేటర్ కుషాయిగూడ లయన్స్ ఆసుపత్రి చైర్‌పర్సన్ కొత్త రామారావు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ నూతన శాసనసభ్యునిగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల దుర్గాప్రసాద్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లూరి ప్రసాద్, మాజీకార్పొరేటర్ కొత్త రామారావు. కొండబాల పద్మారావులు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న లక్ష్మారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు చేపడతారని తెలిపారు. కుల మతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చంపాపేట నాయకులు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ ఎమ్మెల్యేగా మరోసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి చంపాపేట డివిజన్ బిఆర్‌ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నేతృత్వంలో మరోసారి ఎల్‌బినగర్‌లో మరింత వేగంగా అభివృద్ధి జరుగనుందన్నారు. ఈ కార్యక్రమంలో ముడుపు రాజిరెడ్డి, రోజారెడ్డి, రవి ముదిరాజ్, వింజమూరి రాఘవాచారి, సుంకోజు కృష్ణమాచారి, ఉమా మహేశ్వర్, చేగోని మల్లేష్‌గౌడ్, గోగు శేఖర్‌రెడ్డి, చీర తిరుమలేష్, శ్రీను, వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రాఘవాచారి...** ఎల్‌బినగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి చంపాపేట డివిజన్ బిఆర్‌ఎస్ నాయకులు, స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లోని స్వయంభూ శ్రీ కాల భైరవ స్వామి ఆలయంలో శ్రీకాలష్టమి కల్పం



శ్రీ కాలాష్టమి కల్పం పూజలో పాల్గొన్న ఆలయ కమిటి నేతలు

**ఉప్పల్, డిసెంబరు 5 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లోని స్వయంభూ శ్రీ కాల భైరవస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక అష్టమి సందర్భంగా శ్రీ కాలాష్టమికల్పం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి నేతలు లక్ష్మణ్, శామీర్‌పేట వినోద్‌రెడ్డి, బొమ్మల సుధాకర్, రమాకాంత్‌రెడ్డి, కంచమీది శిలయ్య, ఈగ సంతోష్, బొట్టు వెంకట్ ముదిరాజ్, రాకేష్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంగళవారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం మంగళవారం ఉదయం సుప్రభాతం, ప్రభాతకాల సేవ, అభిషేకం, హారతి, తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్న కలాసేవ, అభిషేకం, అన్నప్రసాదవితరణ, పదోషకాల సేవ, అభిషేకం, కాలభైరవస్వామి ఊరేగింపు, జ్వాల తోరణం, మహాశివునిపూజ, జాగరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు మాట్లాడుతూ స్వయంభూ శ్రీ కాలభైరవస్వామి ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.